# GOVERNMENT COLLEGE AUTONOMUS RAJAHMUNDRY
# DEPARTMENT OF POLITICAL SCIENCE

## HUMAN RIGHTS DAY DEC 10TH 2024









# వినూత్నంగా మానవ హక్కుల దినోత్సవం

స్థానిక ప్రభుత్వ కళాశాల, రాజమహేంద్రవరం, రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో 10.12.2024 మంగళవారం ఉదయం 11 గంటలకి డా.బి.ఆర్.అంబేద్కర్ సెమినార్ హాల్ నందు మానవ హక్కుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మానవ హక్కులపై డిబేట్ నిర్వహించడం జరిగింది.విద్యార్థులు అందరూ ఎంతో ఆసక్తిగా పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లిబుచ్చారు. విద్యార్థి వంశీకృష్ణ మాట్లాడుతూ నేరస్తులను సమాజం చిన్న చూపు చూస్తుందని వారికి హక్కులుంటాయని వాటికి పరిరక్షణ కల్పించాలన్నాడు.

విద్యార్థిని అనూష మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, ప్రాథమిక హక్కుల పరిరక్షణ, సమాచార హక్కుల కోసం తెలియపరిచింది.విద్యార్థి నీరజ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల దాడుల గురించి తెలియపరిచాడు.

రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె. సీతా మహాలక్ష్మి గారు మాట్లాడుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి నైతిక విలువలు అవసరమని చెబుతూ మానవ హక్కుల ఆవశ్యకత గురించి వివరించారు.

రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు సయ్యద్ ఫరా ఎస్రూస్ మాట్లాడుతూ పిల్లలలో నైతిక విలువలను పెంపొందించడంతో పాటు, మానవ హక్కులను ఉల్లంఘించకుండా వారిని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్ .కె గారు మాట్లాడుతూ ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించిన రాజనీతి శాస్త్ర విభాగాన్ని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమం లో శ్రీమతి కె .పి.బి.ఎల్ సరోజ, శ్రీ సిహెచ్ రామారావు,

శ్రీ ఏ .రామకృష్ణ, కుమారి ఎస్.రాణి , కుమారి కె.కుసుమకుమారి,శ్రీ సత్యం సూర్యనారాయణ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు...